# ECHO OF HIS CALL

## ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE (ECHO GROUP)

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVII | YEAR OF OUR LORD JESUS CHRIST, JUNE 2022 | NO. 7


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**
**- సామెతలు 4 : 1-10**

1. కుమారులారా, తండ్రి యుపదేశము వినుడి మీరు వివేకమునొందునట్లు ఆలకించుడి
2. నేను మీకు సదుపదేశము చేసెదను నా బోధను త్రోసివేయకుడి.
3. నా తండ్రికి నేను కుమారుడుగా నుంటిని నా తల్లి దృష్టికి నేను సుకుమారుడనైన యేక కుమారుడనై యుంటిని.
4. ఆయన నాకు బోధించుచు నాతో ఇట్లనెను నీ హృదయము పట్టుదలతో నా మాటలను పట్టుకొననిమ్ము నా ఆజ్ఞలను గైకొనినయెడల నీవు బ్రతుకుదువు.
5. జ్ఞానము సంపాదించుకొనుము బుద్ధి సంపాదించు -కొనుము నా నోటిమాటలను మరువకుము. వాటినుండి తొలగిపోకుము.
6. జ్ఞానమును విడువక యుండినయెడల అది నిన్ను కాపాడును దాని ప్రేమించినయెడల అది నిన్ను రక్షించును.
7. జ్ఞానము సంపాదించుకొనుటయే జ్ఞానమునకు ముఖ్యాంశము నీ సంపాదన అంతయు ఇచ్చి బుద్ధి సంపాదించుకొనుము.
8. దాని గొప్ప చేసినయెడల అది నిన్ను హెచ్చించును దాని కౌగిలించినయెడల అది నీకు ఘనతను తెచ్చును.
9. అది నీతలకు అందమైన మాలిక కట్టును ప్రకాశమానమైన కిరీటమును నీకు దయచేయును.
10. నా కుమారుడా, నీవు ఆలకించి నా మాటలనంగీక -రించినయెడల నీవు దీర్ఘాయుష్మంతుడవగుదువు

# మీ అంగలార్పు నాట్యముగా మార్చబడుతుంది!

## YOUR MOURNING WILL TURN INTO JOY! (Psalm 30:11)

(కీర్తనలు 30 : 11).

(ప్రధాన సంఘమునకు పాస్టర్ యస్ శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత ఇవ్వబడిన వర్తమానము)

వ్యతిరేక పరిస్థితుల సమయమున, మనము మన స్నేహితులను లేక వైద్యులను సలహాకొరకు సంప్రదించినప్పుడు, చింతించవద్దు, అన్ని సర్దుకొనిపోతాయి అని చెప్పటముచేత వారు మనలను ఆదరించవచ్చును. సమయము గడుస్తున్న కొలది మీ సమస్యలన్నియు కూడ అదృశ్యమగునని చెప్పుదురు. అనేకమంది దేవుని పిల్లలు బాధ, నొప్పి మరియు శ్రమలలో నివసించుచున్నారు. మన సమస్యలు విస్తరించు చున్నప్పుడు, మనము నిరీక్షణను కోల్పోవుదుము. మన జీవితములలో దేవుని నడిపింపును గురించి మనకు స్పష్టత లేనప్పుడు, మనము అధికముగా చింతించుదుము. ఉదాహరణకు ప్రపంచములోని ప్రజలు కోవిడ్-19 కారణమున ఎంతగానో బాధలు అనుభవించారు. ఏదైనా దుఃఖము, శ్రమ, అనారోగ్య శిక్ష ఎంతో బాధకరమైనది. మన జీవితములో సంభవించిన బాధకరమైన సంఘటనలను గురించి ధ్యానించినప్పుడు, ప్రభువుకు తెలియకుండ ఇది జరిగినదా? అని మనము ఆలోచిస్తాము నా సమస్యలను గురించి ప్రభువు పట్టించుకొనలేదా? అని ఆలోచిస్తాము. అయితే ప్రభువునకు తెలియకుండ మన జీవితములలో ఏదియు సంభవించదని మనము ఖచ్చితముగా ఎరుగవలసినవారమైయున్నాము. అటువంటి బాధకరమైన అనుభవములద్వార మనము వెళుచున్నప్పుడు, దేవుడు దు:ఖములను మరియు శ్రమలను సంతోషముగా మారుస్తాడు! కాబట్టి, మీ ప్రస్తుత దు:ఖము నిశ్చయముగా సంతోషముగా మారును! భయపడవద్దు! ..... మీ దు:ఖము సంతోషమగును అని యేసు చెప్పాడు (యోహాను 16:20).

మనము మత్తయి సువార్త 5:4వ వచనములో దు:ఖపడువారు ధన్యులు వారు ఓదార్చబడుదురని చదువుదుము. ఈ లోకములో ఉన్నటువంటి అన్ని రకములైన లోకసంబంధమైన వాటిని ఆనందించు వారు ఆశీర్వదించబడిన ప్రజలని మనము ఆలోచిస్తాము. అయితే దుఃఖపడువారు ధన్యులు అని ప్రభువు సెలవిచ్చుచున్నాడు! ఇది ఆశ్చర్యముకాదా? దుఃఖపడువారు ధన్యులు అని చెప్పిన ప్రభువు ఆ దుఃఖము సంతోషముగా మార్చబడును అని కూడ పరిపూర్ణముగా ఎరుగును! దీనితో అంగీకరించుటకు అనేకమంది ప్రజలకు చాలా కష్టము.

నిశ్శబ్ధముగా మరియు నిరాశస్థితిలో ఉన్న మనస్సు ఆ వ్యక్తి అధిక దుంఖములో ఉన్నట్లుగా తెలియజేస్తుంది. నిరుద్యోగసమస్య, రోగము, డబ్బులేని స్థితి, పనిచేసే స్థలములో సమస్యలు లేక కుటుంబములో సమస్యలు, భవిష్యత్తును గూర్చిన చింతలు మొదలగువాటి కారణమున దు:ఖములు సంభవిస్తాయి. మన దుఃఖము ఏదైనప్పటికి, అటువంటి దుఃఖ సమయముల ద్వార వెళ్లుచున్న వారు ధన్యులని ప్రభువు సెలవిచ్చుచున్నాడు మరియు మనము ఓదార్చబడుదుము. ఆ కష్ట సమయములు సంతోషకరమైనవిగా మార్చబడును, దీనిని యేసుక్రీస్తువారు వాగ్దానముగా చెప్పాడు, ఇది ఈరోజుకు కూడ వర్తిస్తుంది. ఇకమీదట సంతోషముగా ఉండుము మరియు ఆనందించుము. దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులైయుండుడి (1 పేతురు 5 : 6).

మన బలహీనత మరియు దారిద్ర్య సమయాలలో మనము ప్రభువువైపునకు చూచినట్లయితే, ప్రభువు మనతో మాట్లాడటమును మనము విందుము. ఎటువంటి దుఃఖములు లేకుండ జీవితములలో జీవించువారు ప్రభువు స్వరమును వినలేరు.

...... తరువాయి భాగము 3వ పేజిలో

ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## from your dearly beloved brother...



నీ సరిహద్దులలో సమాధానము కలుగజేయువాడు ఆయనే
మంచి గోధుమలతో నిన్ను తృప్తిపరచువాడు ఆయనే ( కీర్తనలు 147 : 14).



### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


**CHIEF EDITOR**

Angeline Selvakumari Henry, M.A., M.Ed.

**MANAGING EDITOR**

Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**ADMINISTRATION**

Bro. N. Prakasam, M.A., General Manager

**EDITORIAL BOARD**

Sis. Jesy Veena Sam
Bro. M. Paulraj, M.A., B.Ed.
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.

**EDITOR, PUBLISHER & PRINTER**

Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858

**E.mail ID**

sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**

www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**

Echo of His Call


ప్రభువునందు ప్రియమైనవారలారా,

మేము మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు సాటిలేని నామమున మీకు శుభములు తెలియజేయుచున్నాము! ఇప్పటివరకు మమ్ములను ఆశ్చర్యకరముగా నడిపించిన మన ప్రభువైన దేవునికి మేము మా స్తుతులను అర్పించుచున్నాము.

### ప్రతిధ్వనించుపిలుపు మాసపత్రికలు

మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క చెప్పశక్యముకాని కనికరములచేత, ఆయన 16 భాషలలో ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ముద్రించుటకు మనలను బలపరుస్తున్నారు. ఈ పరిచర్యకొరకు ప్రార్థించి మరియు సహకరించేవారిలో ప్రతి ఒక్కరిని దేవుడు విస్తారముగా ఆశీర్వదించును. ఈ మాసపత్రికల కారణమున దేవుని ప్రేమచేత అనేక భాషలు మాట్లాడే ప్రజలు తాకబడ్డారు.

### నెహెమ్యా రెసిడెన్షియల్ బైబిల్ కళాశాల ( హిందీ)

పురుషులకొరకైన మా రెసిడెన్షియల్ బైబిల్ కళాశాల ( హిందీ) కొరకు మేము ఇంకా విద్యార్థుల అవసరతను కలిగియున్నాము. తరగతులు 2022 జూన్ 06వ తేదిన ప్రారంభము అవుతాయి. మేము విద్యను, ఆహారమును మరియు వసతిని అర్హత కలిగిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌గా ఉచితముగా అందిస్తాము. ఈ సమాచారమును దయచేసి ప్రత్యక్షముగా కాని లేక ఉత్తరములు లేక వాట్సాప్ ద్వారా కాని మీ స్నేహితులకు మరియు ప్రార్థనా భాగస్వాములకు తెలియజేయండి. మేము ఒక సంవత్సరము సర్టిఫికెట్ కోర్సును అదే విధముగా రెండు సంవత్సరముల సర్టిఫికెట్ కోర్సును అందిస్తున్నాము. మా నెహెమ్యా బైబిల్ డిప్లమో కళాశాల ఎటిఎ ( ఏషియా వేదాంత అసోసియేషన్) సభ్యత్వము కొరకు రిజిస్టర్డ్‌యైన అభ్యర్థిగా ఆశీర్వాదము పొందుకున్నది. ఈ సంస్థ బైబిల్ కళాశాలకు గుర్తింపును ప్రపంచవ్యాప్తముగా ఇచ్చు ఏజెన్సీయై ఉంటున్నది.

### నెహెమ్యా సాయంకాల బైబిల్ కళాశాల (తమిళ్)

మా సాయంకాల బైబిల్ కళాశాల (తమిళ్) కూడ చాలా చక్కగా పనిచేయుచున్నది. ఈ కళాశాల కూడ 2022 జూన్ 06వ తేదిన ప్రారంభించబడుతుంది. అర్హత కలిగిన స్త్రీ, పురుషులు మాకు ఇంకా అధికముగా కావలసియున్నారు. మేము ఒక సంవత్సరము సర్టిఫికెట్ అదే విధముగా రెండు సంవత్సరముల డిప్లమో కోర్సు సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నాము.

### నెహెమ్యా బైబిల్ కళాశాల యొక్క గ్రంథాలయము

దేవుని కృపచేత, మేము నెహెమ్యా బైబిల్ కళాశాలకు సంబంధించిన గ్రంథాలయ పుస్తకములను కొంచెము కొంచెము కంప్యూటర్‌లో అపెలోడ్ చేస్తున్నాము. మేము దగ్గర దగ్గరగా 7,000 పుస్తకములను కలిగియున్నాము. మేము క్రమమైన పద్ధతిలో ఈ పుస్తకములను కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేయుటకు విస్తారమైన పనిని మరియు అధిక ఖర్చును కలిగియున్నాము. ఈ మా పని మా శక్తికి మించినదిగా కనిపిస్తున్నది. మన దేవుడు ఈ పనికి కావలసిన అధిక నిధులను అనుగ్రహిస్తాడని మేము విశ్వసిస్తున్నాము. కాగా దేవుడు తన ఐశ్వర్యముచొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును (ఫిలిప్పీ... 4 : 19).

### 2021-2022వ సంవత్సరమునకుగాను నెహెమ్యా బైబిల్ కళాశాలల గ్రాడ్యుయేషన్ కార్యక్రమము

దేవుని చిత్తమైతే, మా బైబిల్ కళాశాలల యొక్క గ్రాడ్యుయేషన్ కార్యక్రమము 2021-2022వ అకాడమిక్ సంవత్సరమునకుగాను బాలార్ కాల్వి నిలయము, వేపేరి, పురసవల్కమ్, చెన్నై- 7 నందు సాయంకాలము 5 గంటలకు జూన్ 03వ తేది 2022న జరుగును. మేము మీ ప్రార్థనలను కోరుకొనుచున్నాము. మీరు ఆ దినమున చెన్నైలో ఉన్నట్లయితే, దయచేసి పాలుపంపులు పొందుము.

**Our Ministries:** ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ☼ BIBLECOR - Postal Courses (3 languages) ☼ Online Courses ☼ Theological Correspondence Courses (2 languages) ☼ Church Planting ☼ Nehemiah Bible Colleges ☼ Gospel Printing Press ☼ Great Commission Partners ☼ St. Paul's Matriculation School ☼ Crusades ☼ Community Development

### ఉత్తరభారతదేశమును సువార్తతో చేరుట

ఉత్తరభారతదేశములో నివసించు ప్రజలకు సహాయము చేయుటకు చాలా కాలమునుండి మేము మా హృదయపూర్వకమైన కోరికను మరియు మిషన్‌ను కలిగియున్నాము, అక్కడ అనేక భాషలు మాట్లాడేవారున్నారు వారికి సువార్తను అందించాలనే కోరికను కలిగియున్నాము. మా నెహెమ్యా హిందీ బైబిల్ కళాశాలకు అనేకమంది విధ్యార్థులను తీసుకొనివచ్చుటకు, నేను రాయగడ, పరలఖేముండి మరియు ఖందమాల్ అను ఒరిస్సాలోని ప్రదేశాలకు ప్రత్యక్షముగా వెళ్లాలని ఉద్దేశించాను. ఇది నాకు కష్టమైనప్పటికి, నేను వెళ్లాలని కోరుకున్నాను. మనము కేవలము ఒకే జీవితమును కలిగియున్నాము. ఆ జీవితమును మనప్రభువు దేవుడైన యేసుక్రీస్తునకు అనుగ్రహిద్దాము.

### సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల

సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల చాలా చక్కగా నడుస్తుంది. పిల్లలను వారి ఇంటినుండి పాఠశాలకు మరియు పాఠశాలనుండి వారి ఇంటికి పిల్లలను తీసుకొనిపోవడానికి ఉపయోగించబడుచున్న చిన్న బస్సు తయారుచేయించవలసిన అవసరతలో ఉన్నది. అది ప్రస్తుతము ఉపయోగించే స్థితిలో లేదు. మేము నూతన వాహనమును కొనుగోలుచేయాలి. నూతన వాహనమును కొనుగోలుచేయడానికి కావలసిన డబ్బు కొరకు దయచేసి ప్రార్థించుము. దేవుని చిత్తమైతే, ఈ పాఠశాల జూన్ 13వ తేదిన అనగా సోమవారము తిరిగి ప్రారంభము చేయబడుతుంది. దేవుని కృపచేత, ఈ పాఠశాల తమిళనాడు ప్రభుత్వముచేత ఉన్నతపాఠశాలగా కార్యక్రమములను కొనసాగించుటకు గుర్తింపును సంపాదించుకున్నది. భారతదేశ ప్రభుత్వము కూడ ఈ పాఠశాలకు క్రైస్తవ మైనార్టీ సంస్థగా స్థానమును అనుగ్రహించినది.

మా ప్రాముఖ్య పరిచర్యలైన పోస్టల్ బైబిల్ కోర్సులు, సువార్త ముద్రణాయంత్రము, ఔట్‌రీచ్ మీటింగ్స్ మరియు సాంఘిక కార్యక్రమాలు మొదలగువాటికొరకు మీ ప్రార్థనలలో దయచేసి జ్ఞాపకము ఉంచుకొనుము.

నా కుటుంబము మరియు నేను చక్కని ఆరోగ్యమును కలిగియున్నాము. దయచేసి మా సహకారులైన సహోదరులు మాన్యుయేల్ యమ్. పాల్‌రాజ్, పాస్టర్ యమ్. యమ్. ముత్తు మరియు సహోదరులు ఇలాన్‌గోవన్ అను మొదలగువారు అనారోగ్యముతో ఉన్నారు దయచేసి మీ ప్రార్థనలలో జ్ఞాపకము చేసుకొనుము.

మీరు ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలను ప్రేమించి మరియు ఆర్థికముగా సహకరించినట్లయితే దేవుడు మిమ్ములను అధికముగా ఆశీర్వదించును. మేము మీ కొరకు నిజముగా ప్రార్థన చేయుచున్నాము. ఈ పరిచర్యలన్నియు దేవుని రాజ్య విస్తరణకొరకై జరుగుచున్నాయని పరిశుద్ధాత్ముడు నీతో మాట్లాడినట్లయితే, దయచేసి మీ అర్పణలు మరియు సహకారమును మా పరిచర్యకు పంపించుము. దేవుడు మిమ్ములను నిశ్చయముగా ఆశీర్వదించును.

ప్రభువు బహిరంగముగా వివరించలేని అనేక బాధలు మరియు సమస్యలనుండి ఏ విధముగా విడిపించాడో అనేక సాక్ష్యములను మేము కలిగియున్నాము. కాబట్టి, మాకొరకు నిత్యము ప్రార్థన చేయుము. దేవుని కృప మీతో ఉండునుగాక.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్**

(+91) 98412 71858 / 98410 71858,
E.mail : samselvaraj333@gmail.com

1వ పేజి తరువాయి భాగము.

మనము నిరుత్సాహమును మరియు బాధలను అనుభవించుచున్నప్పుడు దేవుని స్వరమును మనము వినగలము మరియు ఆయన తాకిడిని గ్రహించగలము. అయితే మన అనుకూల సమయములో ప్రభువు స్వరమును వినుట చాలా అరుదు. అందుకోసవే ప్రభువు సెలవిచ్చునదే మనగా, దుంఖపడువారు ధన్యులు.

అపోస్తలుడైన పౌలు ఏదో ఒక విధమైన బాధను అనుభవించి తన శరీరమునుండి దానిని తొలగించుమని దేవునికి ప్రార్థనచేశాడు. అయితే దేవుడు సెలవిచ్చినదేమనగా, నా కృప నీకు చాలును, బలహీనతయందు నా శక్తి పరిపూర్ణ మగుచున్నది (2వ కొరింథీ...12:9). పౌలు సంతోషకరమైన మరియు తృప్తికరమైన జీవితమును జీవించి ఉండగలడు. అయితే అతడు అటువంటి జీవితమును కోరుకొనలేదు ఏలయనగా అటువంటి జీవితము దేవుని తాకిడిని చూడలేకపోయినది లేక ఆయన స్వరమును వినలేకపోయినది. ప్రభువు స్వరమును వినుటకు అతనిని నడిపించే బాధకరమైన జీవితమును జీవించుటకు అతడు ప్రాధాన్యత ఇచ్చాడు మరియు అతడు అటువంటి జీవితమును సంతోషకరమైనదిగా మరియు మహిమకరమైనదిగా ఎంచాడు. అతడు సెలవిచ్చునదేమనగా, ఏ విధము చేతనైనను మృతులలోనుండి నాకు పునరుత్థానము కలుగవలయును. మోషే గురించి లేఖనము సెలవిచ్చునదేమనగా, మోషే పెద్దవాడైనప్పుడు విశ్వాసమునుబట్టి ఐగుప్తు ధనముకంటె క్రీస్తు విషయమైన నింద గొప్ప భాగ్యమని యెంచుకొని అల్ప కాలము పాప భోగము అనుభవించుటకంటె దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించి, ఫరో కుమార్తె యొక్క కుమారుడని అనిపించు కొనుటకు ఒప్పుకొనలేదు, ఏలయనగా అతడు ప్రతిఫలముగా కలుగబోవు బహుమానమందు దృష్టి యుంచెను (హెబ్రీ 11 : 24-26).

మనము లోతైన శ్రమలో ఉన్నప్పుడు, దానిలోనుండి బయటకు వచ్చుటకు కోరుకుంటాము. అయితే అటువంటి సంధర్భములలో, మన స్వంత బలముమీద ఆధారపడుటకు బదులుగా, దేవుని మీద మాత్రమే ఆనుకొనియున్నట్లయితే, మనము ఖచ్చితముగా ప్రభువు యొక్క తాకిడిని అనుభవించగలము. మనము వాటి పట్ల జాగ్రత్త మరియు ఓపికతో వ్యవహరించినట్లయితే, మనము నిశ్చయముగా అధిక మార్పులు మరియు ఆశీర్వాదములతో వరములు పొందినవారము అవుతాము. కీర్తనాకారుడైన దావీదు సంఘములోని ప్రభువు సన్నిధికి వెళ్లి ఆయనయెదుట కీడులచేత చుట్టబడిన ప్రతిసారి మోకరించి ప్రార్థించాడు. అతడు పొరపాట్లు చేసినప్పుడు లేక లోతైన శ్రమలలో ఉన్నప్పుడు అతడు ఎల్లప్పుడు సంఘములోని ప్రభువు సన్నిధిని వెదకాడు. ప్రభువు అన్ని సమస్యలనుండి అతనిని విడిపించాడు. ప్రభువు అతనిని ఆశీర్వదించాడు, ఆదరించాడు మరియు అతని బాధలన్నిటిని సంతోషముగా మార్చాడు. ప్రియమైన దేవుని బిడ్డ, నీవు వ్యతిరేక పరిస్థితులు ఉన్న మార్గములో నడుస్తున్నావా? మీ సమస్యల నుండి బయటకు వచ్చుటకు దేవునికి బయట మార్గములను వెదకవద్దు, అటువంటి సాధనములను అనుసరించవద్దు. లోక మార్గములను అనుసరించుట చేత అవి మిమ్ములను గొప్ప అపాయము, ఇబ్బందులు మరియు ఓటములలోనికి నడిపిస్తాయి. దయచేసి దీనిని పరిశుద్ధాత్ముని స్వరముగా భావించుము ఇది నీకు సెలవిచ్చునదేమనగా నీ కుటుంబము, ఆర్థిక పరిస్థితి, టైటిల్, గుర్తింపు మరియు చాలా ప్రాముఖ్యముగా మీ పరిచర్య అను మొదలగు వీటికన్న మీరు ప్రభువుమీద నమ్మకము మరియు విశ్వాసమును ఉంచినట్లయితే నిశ్చయముగా ఆయన మీ కోరికలను నెరవేర్చును. కాబట్టి జాగ్రత్తగా వినుము. ఈ ఉద్దేశమునకు నీవు ఎన్నుకొనవలసిన స్థలము ఏదనగా అది నీ సంఘమే. దయచేసి నీ సంఘమును ఘనపరచుము మరియు నీ కాపరిని ఘనపరచుము. విస్తారముగా సంపూర్ణ ఆశీర్వాదములు మరియు సంపూర్ణ సంతోషము మీ సంఘములోనే కలవు. కొందరు మానుకొను చున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచినకొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము ( హెబ్రీ 10 : 25).

## 1. వ్యసనమువలన నా ప్రాణము నీరైపోయెను!

వ్యసనమువలన నాప్రాణము నీరైపోయెను నీ వాక్యముచేత నన్ను స్థిరపరచుము ( కీర్తనలు 119 : 28).

ఏ ఒక్క వ్యక్తి తన చింతవలన తన యెత్తును ఎప్పటికిని ఎక్కువచేసుకోలేడు మరియు తక్కువ చేసుకొనలేడు, ఆలాగుననే ఆచరణలో బాధల సమయములో చింతించకుండ ఉండలేము.

దావీదు అనేక సమస్యలను ఎదుర్కొన్నాడు-మొదట తన మామచేత అనగా రాజైన సౌలుచేత, తరువాత తన కుమారుడైన అబ్షాలోముచేత మరియు అనేకసార్లు ప్రజలచేత మరియు ఇతర దేశాల రాజులచేత. అయితే అతడు తనను పిలిచిన దేవునిమీద ఆనుకొనుటచేత, దేవుడు అతనియొక్క బాధలను మరియు ఇబ్బందులను గొప్ప సంతోషములోనికి మార్చివేశాడు!

మనలో అనేకులు కూడ అటువంటి కష్టసమయాల ద్వార నడువవలసియున్నది. కొన్ని గుండెను పగిల్చేవి మరియు ప్రాణ హత్యకు పురికొల్పేవి. మనము సలహాకొరకు కేవలము మనుష్యులవైపునకు తిరుగుతే, వారు మనలను మోసపుచ్చవచ్చును. కొందరు మనలను తప్పుగా నడిపించవచ్చును. చింతల మరియు కన్నీళ్ల కార్చే పరిస్థితుల మధ్యలో, మనము ప్రభువుమీద ఆనుకొని ఆయనమీదనే విశ్వాసముంచినట్లయితే, ఆయన ఖచ్చితముగా మరియు షరతులులేకుండ బాధలలోనుండి మనము బయటకు వచ్చుటకు సహాయము చేయును మరియు ఆశ్చర్యకరముగా మనలను ఆదరిస్తాడు. భీకరుల ఊపిరి గోడకు తగిలిన గాలివానవలె ఉండగా నీవు బీదలకు శరణ్యముగా ఉంటివి దరిద్రులకు కలిగిన శ్రమలో వారికి శరణ్యముగాను గాలివాన తగులకుండ ఆశ్రయముగాను వెట్ట తగులకుండ నీడగాను ఉంటివి (యెషయా 25:4).

శ్రమలు విస్తరించినప్పుడు, మనము బైబిలును గట్టిగా చదువుటకు ఎక్కువ సమయమును గడపాలి. మనము దేవుని నుండి ఆశ్చర్యకరమైన విడుదలకొరకు విశ్వసించి ఎదురుచూడాలి. మనవంటి శ్రమలద్వార వెళ్లిన తన పిల్లలను విడిపించిన విధముగా మనలను కూడ ఆయన విడిపించును! నిశ్చయముగా మీ జీవితములో మీరు ఆశించే వాటికంటే గొప్పవాటిని దేవుడు చేస్తాడు. ఈ వర్తమానమును ప్రకటించు నేను కేవలము దేవుడి మీద మాత్రమే ఆధారపడ్డాను మరియు ఆయన మాటలను బిగ్గరగా చదువుట చేత మరియు పూర్ణ విశ్వాసముతో వాటిని ధ్యానించటము చేత నా జీవితములో ముందుకు వెళ్లాను మరియు నా అనేకమైన కష్టములలో పూర్ణముగా ప్రభువుమీద ఆధారపడ్డాను. నా బైబిలులో నేను కొన్ని వచనాలను నేను గుర్తు పెట్టుకున్నాను, అనగా ఏ దినములలోనైతే నేను దేవుని స్వరమును విన్నానో మరియు నమ్మశక్యముకాని గొప్ప విజయాలను నేను సంపాదించుకొన్నానో ఆ దినములలో నేను ఆ విధముగా గుర్తుపెట్టుకున్నాను! మీరు కూడ ఈ విధముగా చేసినట్లయితే విజయము మీది!

## ౨. కన్నులు క్షీణించుచున్నవి!

బాధచేత నా కన్ను క్షీణించుచున్నది యెహోవా, ప్రతిదినము నేను నీకు మొఱ్ఱపెట్టుచున్నాను నీ వైపు నా చేతులు చాపుచున్నాను (కీర్తనలు 88 : 9).

బాధచేత అతని కన్నులు క్షీణించుచున్నాయని కీర్తనాకారుడు చెప్పుచున్నాడు. ఒకటి బాధగా ఉన్నట్లయితే, మరొకటి తన దృష్టిలో మార్పును అనుభవించగలదు. బాధ ఒక వ్యక్తి క్రుంగిపోవునట్లు చేస్తుంది, ఆలోచించే సామర్థ్యమును తగ్గిస్తుంది, నిద్రలేకుండ చేస్తుంది, తక్కువ జ్ఞాపకశక్తి ఉండునట్లు చేస్తుంది మరియు భవిష్యత్తును గురించి ఒక వ్యక్తి నిరీక్షణను కోల్పోవునట్లు చేస్తుంది. మనము ఇతరులనుండి పొందు సహాయమును కూడ తగ్గిస్తుంది. దీనినుండి బయటకు వచ్చుటకు మనము ఏమిచేయాలి? నిరుత్సాహమునకు చోటు ఇవ్వకుండ మనము రెండు సంగతులను చేయగలము.

1. మన నిజ స్థితిని గురించి మనము ప్రార్థన ద్వార దేవునికి చెప్పవచ్చును. నా చర్య అంతయు నేను చెప్పుకొనగా నీవు నాకు ఉత్తరమిచ్చితివి నీ కట్టడలను నాకు బోధింపుము (కీర్తనలు 119 : 26). దేవునితో సమయమును గడుపుట మరియు ఆయనతో మాట్లాడుట గొప్ప విజయములను తీసుకొని వస్తుంది. అయితే ఈ దినములలో, ప్రజలు వారి స్వంత విషయాలు మరియు సంగతులు మరియు లోకసంబంధమైన ప్రయోజనాలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నారు అనగా వినోదము మరియు టెలివిజన్ ప్రదర్శనలు అను మొదలగువాటికి ప్రార్థనలో దేవునితో మాట్లాడకుండ సమయమును గడుపుచున్నారు.

నేటి క్రైస్తవ టెలివిజన్ ప్రసంగీకులు అనేకమంది ఆత్మసంబంధమైన క్రైస్తవులను మార్చివేశారు. సోమరులుగా మరియు ఎటువంటి అభివృద్ధి లేనివారినిగా మార్చివేశారు. ప్రార్థనాపరులైన క్రైస్తవులను ప్రార్థనహీనులుగా చేశారు, బైబిలును అధ్యయనము చేసే క్రైస్తవులను బైబిల్ చదవకుండ ఉండే క్రైస్తవులుగా చేశారు. ఇది ఒక ఆచారముగా మారిపోయినది. అయితే మీరు క్రైస్తవ కార్యక్రమములను కొంత సమయము చూడవచ్చును, దానిని ఆపివేసిన తరువాత ప్రార్థనలో సమయమును గడుపుము, బైబిల్ చదువుట మరియు ధ్యానించుటలో సమయమును గడుపుము. ఖచ్చితముగా మీరు విజయమును సాధించుదురు. మీ సమయమంత అనగా ఉదయము 5 గంటలు మొదలుకొని రాత్రి వరకు టెలివిజన్ చూచుటకే గడిపినట్లయితే మీరు ఖచ్చితముగా ఓటములను ఎదుర్కొందురు! ఏలయనగా, అపవిత్రమైన సిద్ధాంతములు మరియు సమాచారముల వలన అనేకమంది నిష్కపటులు మోసపోయి తికమక అను సుడిగాలిలో కొట్టుకొనిపోవుచున్నారు. ఆత్మ రక్షణకు బదులుగా ప్రతి ప్రసంగీకుడు తన స్వార్థపు కోరికలతో పరిశుద్ధాత్మకు విరోధముగా నడుచుకొనుచున్నారు. ఇది కూడ ప్రస్తుత ప్రమాదమునకు ఒక సాక్ష్యముగా ఉన్నది. జీవితమును రక్షించుకొనుటకు మీ విశ్వాసమును మీరు నిశ్చయముగా ముందుకు కొనసాగిస్తారని నేను నిరీక్షించుచున్నాను.

2. మీరు మీ చేతులను దేవుని యెదుట చాపవలసినవారైయున్నారు! దీని అర్థమేమనగా మీ శ్రద్ధ మరియు విశ్వాసము కేవలము దేవుడిమీదనే ఉంచుట.

...... తరువాయి భాగము 6వ పేజిలో

నెహెమ్యా బైబిల్ రెషిడెన్షియల్ / సాయంకాల కళాశాల,
వెలచ్చేరి / చేపక్ మరియు సంతోషపురమ్, చెన్నై.
మీడియమ్: హింది /తమిళ్
సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది
సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : ఒక సంవత్సరము
సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు
అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
✶ ONLINE CLASSES ARE AVAILABLE ✶

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## జూన్ 19 2022 నుండి జూలై 18 2022 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)



# దేవుడు తన పనిలో ఉన్నాడు!

## స్తుతించుట కొరకు విషయాలు

| | |
|---|---|
| జూన్ 19 : | మన ప్రభువు మా ఉపసంపాదకుడు, సహోదరుడు మాన్యుయేల్ యమ్. పాల్‌రాజ్ మరియు అతని కుటుంబ సభ్యులను సమస్త కీడు ప్రభావములనుండి కాపాడుచున్నాడు. |
| జూన్ 20 : | గత నెలలలో మా పరిచర్య ప్రయాణములను దేవుడు ఆశీర్వదించినందుకై ఆయనను స్తుతించుడి. |
| జూన్ 21 : | మా కొరకు ప్రార్థనచేసే మరియు సహకరించేవారికొరకు దేవుని స్తుతించుడి. |
| జూన్ 22 : | దేవుడు గత నెలలో మా ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యలన్నిటిని ఆశీర్వదించాడు. |
| జూన్ 23 : | దేవుడు ఉత్తరభారతదేశములో సువార్త అందని ప్రదేశములకు వెళ్లి సువార్త ప్రకటించుటకు మాకు కృపతో సహాయము చేశాడు. |
| జూన్ 24 : | మా హిందీ ఆన్‌లైన్ వేదాంత కోర్సుల పట్ల దేవుడు తన విస్తారమైన కనికరములను చూపిస్తున్నందుకు ఆయనను స్తుతించుడి. |
| జూన్ 25 : | దేవుడు మా ప్రధాన మరియు శాఖ సంఘములను నూతన విశ్వాసులతో ఆశీర్వదించాడు. |
| జూన్ 26 : | మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములన్నిటిని బట్టి దేవుని స్తుతించుడి. |
| జూన్ 27 : | మేము మా మిషన్ ఫీల్డులనుండి మంచి నివేదికలను పొందుకొనుచున్నాము. |
| జూన్ 28 : | సంస్థను ఇప్పటివరకు నడిపించుటలో మా ప్రయత్నములు సఫలమగుటకు కార్యము చేసిన దేవుని స్తుతించుడి. |
| జూన్ 29 : | మా ఆదివారపు కార్యక్రమములు మరియు ఇతర ఆరాధనలపట్ల దేవుడు కృపచూపినందుకు ఆయనను స్తుతించుడి. |
| జూన్ 30 : | దేవుడు మా ప్రధాన సంఘములోని స్త్రీల సభలను ఆశీర్వదించాడు. |
| జూలై 01 : | 1969వ సంవత్సరమునుండి మాసపత్రిక పరిచర్య పట్ల మా సమర్పణను బట్టి దేవుడు మమ్ములను ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి. |
| జూలై 02 : | మా ప్రధాన సంఘములో పురుషుల సభను దేవుడు ఆశీర్వదించాడు. |
| జూలై 03 : | మా ముద్రణాయంత్రములో ముద్రించబడి మిషన్‌ఫీల్డులకు పంపించబడిన 16 భాషలలోని మా ప్రచురణలను బట్టి దేవుని స్తుతించుడి. |

## ప్రార్థించుటకొరకు విషయాలు

| | |
|---|---|
| జూలై 04 : | మా ఆంగ్ల ఉపసంపాదకుడు మరియు సహోదరుడైన మాన్యుయేల్ పాల్‌రాజ్ తన అనారోగ్యము నుండి పూర్తిగా కోలుకొనునట్లు నిరంతరము ప్రార్థన చేద్దాము. |
| జూలై 05 : | మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలకు సమర్పణ కలిగిన పనివారిని దేవుడు అనుగ్రహించులాగున ప్రార్థన చేయుము. |
| జూలై 06 : | దేవుడు మా కో- ఆర్డినేటర్లు మరియు పాస్టర్లకు నూతన బలమును ఇచ్చునట్లు ప్రార్థించుము. |
| జూలై 07 : | లోకములోని ఆత్మసంబంధమైన నాయకుల కొరకు ప్రార్థించుము. |
| జూలై 08 : | ప్రపంచములోని ప్రజలందరిపైన ఆయన ఆశీర్వాదములకొరకై ప్రార్థించుము. |
| జూలై 09 : | మా సీనియర్ పాస్టరుగారు తన జీవితచరిత్రను వ్రాస్తు ఉండగా దేవుడు పరిశుద్ధాత్ముడి ద్వార ఉత్తమ నడిపింపును అనుగ్రహించులాగున ప్రార్థించుము. |
| జూలై 10 : | మా ప్రార్థనా భాగస్వాములు, చందా భాగస్వాములు, విశ్వాసభాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబ సభ్యుల కొరకు ప్రార్థించుము. |
| జూలై 11 : | ఈ నెలలో ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యలకు కావలసిన నిధులకొరకు ప్రార్థించుము. |
| జూలై 12 : | మా మిషన్‌ఫీల్డు పనివారికొరకు ప్రార్థించుము. |
| జూలై 13 : | మా పరిచర్య మీటింగ్స్ మరియు సంస్థయొక్క అన్ని కార్యక్రమములపట్ల ప్రభువు యొక్క సమ్మతి కొరకు ప్రార్థించుము. |
| జూలై 14 : | మా పరిచర్యల ఆర్థిక అక్కఱల కొరకు ప్రార్థించుము. |
| జూలై 15 : | ప్రపంచమునుండి కరోనా వైరస్ పూర్తిగా తొలగిపోవునట్లు ప్రార్థించుము |
| జూలై 16 : | స్త్రీలు మరియు పిల్లలపట్ల హింస తొలగిపోవునట్లు ప్రార్థించుము. |
| జూలై 17 : | క్రైస్తవ సంస్థలన్నిటి కొరకు ప్రార్థించుము. |
| జూలై 18 : | మా సీనియర్ పాస్టరైన యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులను దేవుడు అన్ని విధములైన చెడు ప్రభావములనుండి కాపాడునట్లు దేవుని ప్రార్థించుము. |

4వ పేజి తరువాయి భాగము..

మీ ఆలోచనలన్నియు మరియు చర్యలన్నియు దేవుడిని సంతోషపెట్టాలి. మీరు ఇతరులను తొందరపెట్టుచు మరియు ఇతరులను మోసముచేయుచు ధీర్ఘ ప్రార్థనలు మరియు అనేకరోజులు ఉపవాస ప్రార్థనలు చేయుచున్నట్లయితే అది దేవుని దృష్టిలో వ్యర్థమే. దేవుని వాక్యమును వినని వాని ప్రార్థనలు ఆయనకు అసహ్యము. ధర్మశాస్త్రము వినబడకుండ చెవిని తొలగించుకొనువాని ప్రార్థన హేయము (సామెతలు 28:9). భక్తిహీనులు అర్పించు బలులు యెహోవాకు హేయములు యథార్థవంతుల ప్రార్థన ఆయనకు ఆనందకరము. భక్తిహీనుల మార్గము యెహోవాకు హేయము నీతి ననుసరించు వానిని ఆయన ప్రేమించును (సామెతలు 15 : 8,9).

ఈ రోజు మీ శ్రద్ధ ఎక్కడ ఉన్నది? ఎవరినుండి మీరు సహాయమును వెదకుచున్నారు? ఏ మార్గమున మీరు వెదకుచున్నారు?

## 3. విరిగినలిగిన ఆత్మ

సంతోషహృదయము ముఖమునకు తేటనిచ్చును. మనోదుంఖమువలన ఆత్మ నలిగిపోవును ( సామెతలు 15 : 13). సంతోషముగల మనస్సు ఆరోగ్యకారణము. నలిగిన మనస్సు ఎముకలను ఎండిపోజేయును (సామెతలు 17 : 22).

ఇనుము, ఇత్తడి లేక అల్యూమినియమ్ అను మొదలగువాటితో తయారు చేయబడిన వస్తువులు విరిగిపోయి నప్పటికి తిరిగి హత్తుకొనగలవు. అయితే మన హృదయములో దాచబడిన ఆత్మ విరిగిపోయినట్లయితే, ఎటువంటి నిపుణత కలిగిన వైద్యుడైన లేక సైకియాట్రిస్ట్యైన కూడ దానిని సరిచేయలేడు. ఈ లోకములో మనము ఎదుర్కొనే ఓటములు, ఆర్థిక తికమకలు, అనారోగ్యము మరియు ఆర్థిక సమస్యలు అను మొదలగునవి విరిగిన మన హృదయములకు కారణములు. వీటిని జయించుటకు ఒకే ఒక మార్గము అదే ప్రభువు దగ్గరకు వెళ్లటము. యెహోవా మందిరమునకు వెళ్లుదమని జనులు నాతో అనినప్పుడు నేను సంతోషించితిని (కీర్తనలు 122 : 1).

ఎవరైతే నిజముగా ప్రభువును స్తుతించి మరియు ఆరాధిస్తారో వారితో కలసి వెళ్లటము చాలా ప్రాముఖ్యము. మీరు పరిశుద్ధాత్మతో నింపబడి, మీ చేతులతో చప్పట్లు కొట్టుచు ప్రభువును ఆరాధించుచు, మీ చేతులు మీ తలలకు పైకి ఎత్తి, అదే విధముగా మోకరించే స్థితిలో ఉంటు, సంతోషముగా ప్రభువు ఎక్కడేతే ఆత్మతోను మరియు సత్యముతోను ఆరాధించబడతాడో ఆ ప్రదేశములో మీరు ఉండవలసినవారైయున్నారు. తరువాత మీరు ఆనందము మరియు సంతోషముతో నింపబడుదురు, మీ రోగము కనిపించకుండ వెళ్లిపోతుంది, నీకు వ్యతిరేకముగా చేయబడిన మంత్రాలు శక్తిలేనివిగా మార్చబడతాయి మరియు అన్ని బానిసత్వములనుండి శాశ్వతముగా నీవు విడుదలపొందుతావు.

ఈ విధమైన ఆరాధనను మేము పలురకముల భాషలతో కూడిన ప్రతిధ్వనించు పిలుపు సంఘములో అనుభవించుచున్నాము. ఇది ఎంతటి గొప్ప ఆనందము! మేము ఎంత సంతోషముగా ఉన్నాము! ఎంతటి సమాధానమును మేము ఆనందించుచున్నాము! ప్రియమైన కాపరులారా, మీ సంఘ సభ్యులను ఈ విధమైన ఆరాధనలోనికి నడిపించి వారి బానిసత్వమునుండి వారు విడుదల పొందునట్లు వారికి సహాయము చేయుము. ప్రియమైన చదువరులారా, మీ సంఘమునకు ప్రాధాన్యత ఇవ్వండి. తరువాత, మీ సంఘము యొక్క సంపూర్ణతచేత మీరు ఆశీర్వదించబడుదురు. ప్రభువునందు ఎల్లప్పుడు ఆనందించుడి మరల చెప్పుదును ఆనందించుడి! (పిలిప్పీ....4 : 4). సంఘము మాత్రమే! సంఘము మాత్రమే!! నిరీక్షణలేనివారికి ప్రభువు నిరీక్షణ ఇచ్చు స్థలము మరియు సంతోషములేనివారికి సంతోషమును ఇచ్చు స్థలము సంఘముమాత్రమే. మీ సంఘములో ప్రతి ఆదివారము మరియు ఇతర సభలలో ప్రభువును అరాధించుము. యెహోవా మందిరములో నాటబడినవారై వారు మన దేవుని ఆవరణములలో వర్థిల్లుదురు (కీర్తనలు 92 : 13).

## 4. ఇది నిరాశను కలుగజేస్తుంది

ఒకని హృదయములోని విచారము దాని క్రుంగజేయును దయగల మాట దాని సంతోషపెట్టును (సామెతలు 12 : 25).

విచారము హృదయము కుంచించుకొనిపోవునట్లు చేస్తుంది, ఇది హృదయము సాధారణముగా పనిచేయకుండ నిలిపివేస్తుంది, ప్రజలు విచారములో ఉన్నప్పుడు వారు సహజముగా ఆలోచించలేరు. కొన్ని సమస్యల కారణమున మన మనస్సులో సంభవించిన మార్పులు, తీవ్ర నిర్ణయమును తీసుకొనుటకు మనలను నడిపిస్తుంది. కొందరు వారి ఇళ్లలో నుండి బయటకు వెళ్లుదురు మరియు ఎక్కడ సమాధానమును పొందుకుంటామా అని సమాధానమును వెదకుదురు. వారి సమస్యలను పరిష్కరించుటకు కొందరు అనేక మార్గములను వెదకుదురు మరియు వారు విఫలమయినప్పుడు వారు అత్యంత తీవ్రమైన నిర్ణయములు తీసుకొందురు. ఒక రహస్యముగా చెప్పాలంటే, యేసుక్రీస్తు మార్గములలో జీవితమును జీవించు ఏ వ్యక్తియైన ప్రాణహత్య గురించి ఎప్పటికి ఆలోచించడు. ఇది వాస్తవమైన విషయము! ఆశ్చర్యకరమైనది!! ఇక్కడ క్రైస్తవ్యము యొక్క మార్గము ఇతర విశ్వాసముల ఆలోచనలకన్న ఉన్నతముగా మరియు ధృఢముగా నిలుస్తుంది!

దావీదు పలు రకముల సమస్యలను ఎదుర్కొన్నప్పటికి, అతడు ప్రభువునందు బలమైన విశ్వాసమును కలిగియున్నాడు. .......దావీదు మిక్కిలి దుఃఖపడెను...... దావీదు తన దేవుడైన యెహోవానుబట్టి ధైర్యము తెచ్చుకొనెను (1 సమూయేలు 30 : 6).

## 5. దావీదు యొక్క అనుదిన అనుభవములు!

దేవా, నన్ను కరుణింపుము మనుష్యులు నన్ను మ్రింగవలెనని యున్నారు దినమెల్ల వారు పోరాడుచు నన్ను బాధించుచున్నారు ( కీర్తనలు 56 : 1).

ఉపద్రవములు మరియు ఇబ్బందులు మూడు విధములైన మార్గములనుండి వచ్చును.

1. మన ఆలోచనలను బట్టి
2. మన జీవితములో మనము తీసుకొనే తప్పుడు నిర్ణయములనుబట్టి
3. దురాత్మల ప్రభావమును బట్టి. అసూయ మరియు ప్రజలు కోపము పుట్టించు చర్యలు.

ప్రజల భయము.

కొన్నిసార్లు మనమీద మనము నిశ్చయతను కోల్పోవుదుము మరియు ఈ విధమైన మనస్సుతో మనము చాలా ప్రమాదకరమైన స్థితిలో ముగించబడుదుము. అటువంటి పరిస్థితిలో దావీదు ఈ విధముగా సెలవిచ్చుచున్నాడు-మనిషి నన్ను మ్రింగివేయును. భయము మరియు సందేహములు ఎటువంటి శక్తికలిగిన మనిషినైనా ఉపయోగములేని వ్యక్తిగా మారుస్తాయి. దీనిపై అభిప్రాయములో ఎటువంటి మార్పు ఉండదు.

దావీదు శత్రువులచేత చుట్టబడినప్పుడు, ఇతరులచేత దాడికి గురి అగుదునేమో అనే భయమును అతడు కలిగియుండెను మరియు ఎల్లప్పుడు యుద్ధము సంభవిస్తుందేమో అన్న ఆలోచన అతడు కలిగియుండేవాడు. అంతేకాకుండ అతడు అధికముగా భయము కలిగిన ఆత్మతో ఉండెను ఏలయనగా బంధువరివారము అతనిమీద దాడిచేస్తారేమో అన్న అపాయపు ఆలోచనవలన.

భయమును వణుకును నాకు కలిగెను అందువలన నా యెముకలన్నియు కదిలెను. ఒకని శ్వాసము నా ముఖమును కొట్టగా నా శరీర రోమములు పులకించెను ( యోబు 4 : 14,15)

భయమును లేఖనము తీవ్రముగా ఖండిస్తుంది. అగ్ని గుండములో పాలుపంపులు పొందువారి పేర్ల జాబితాలో బైబిల్ భయపడేవారి పేరును మొదటగా ఉంచటము అనేది ఆశ్చర్యకరమైన విషయము. పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులు, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పాలు పొందుదురు. ఇది రెండవ మరణము (ప్రకటన 21:8). విడువబడినవారు గమనింపబడకపోయినట్లయితే, అది మన నిత్యత్వమును నాశనము చేస్తుంది.

కేవలము రెండంచుల ఖడ్గమైన దేవుని వాక్యము సహాయముచేతనే ఈ భయమును మనము జయించగలము మరియు దానిని మన జీవితములలోనుండి పూర్తిగా తొలగించుకొనగలము.

మొట్టమొదటగా, మనము భయమును సరిగ్గా గుర్తించాలి. ఇది చీకటిగల ఆత్మ. దేవుడు మనకు శక్తియు ప్రేమయు, ఇంద్రియనిగ్రహమును గల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనముగల ఆత్మ నియ్యలేదు ( 2 తిమోతి 1 : 7). దానియొక్క మూలము నరకము మరియు ఇది దేవునితో చేయదగినది ఏమియులేదు. వాస్తవమునకు, దానియొక్క సన్నిధి దేవుని నుండి మనిషిని దూరము చేస్తుంది. కొంతమంది భయమును ఒక వైఖరిగా తలంచుదురు. అది పొందుకొనిన స్వభావము లేక సాధారణస్థల అలవాటు. భయమును చులకనగా తీసుకోవడము అనేది ఆత్మసంబంధమైన మూర్ఖత్వము. ఇది వాస్తవమునకు ఆటంబాంబులోనికి ఒక అణువును బయటకు త్రోసివేసి మీ జీవితమునకు ఒక ప్రవహాదమును తీసుకొనివస్తుంది. ఇది దయ్యమునుండి వస్తుంది. కాబట్టి దానిని ఎదిరించుము. భయమును సహించడము అంటే సింహపు పిల్లను పెంచుకోవడమే. అది ఏదో ఒకరోజు నిన్ను గాయపరచి ప్రాణహాని కలుగజేస్తుంది. ఈ రోజే మీ జీవితములో ఆ దురాత్మను బయటకు పంపించివేయుము!

పిరికితనముగల ఆత్మను గురించి దేవుని వాక్యము ఏమి చెప్పుచున్నదో తెలుసుకొని ఇప్పుడే దానికి వ్యతిరేకముగా తీవ్రమైన ఎదురుదాడిని కలిగి దానిని పారద్రోలుము. శత్రువుకు వ్యతిరేకముగా విశ్వాసియొక్క చేతిలో ఉన్న చక్కని ఆయుధము ఏమనగా యేసు రక్తము. నీవు దానిని ఉపయోగించు ప్రతిసారి, సాతాను దాని మార్గములో స్థంభించిపోతుంది. సాతాను వణుకునట్లు చేయుము. యేసు రక్తముచేత కప్పబడకుండ మన జీవనోపాధిలోని దేనిని కూడ అనుమతించకూడదు. ఆవిధముగా చేసినప్పుడే దురాత్మ నశించిపోతుంది.

ఏది వచ్చునని నేను బహుగా భయపడితినో అదియే నాకు సంభవించుచున్నది నాకు భీతి పుట్టించినదే నా మీదికి వచ్చుచున్నది (యోబు 3 : 25).

సాతాను తనను తాను తెలుసుకున్నప్పుడే తాను బలహీనుడనని భావిస్తాడు ఏలయనగా అతడు నరకమునకు వెళ్లువరకు తన నిజ స్థితిని ఎప్పుడును తెలుసుకొనలేదు. మన జీవితములోనుండి సాతానును బయటకు త్రోసివేయుటకు మనము మన విమోచకుడైన యేసుక్రీస్తు రక్తమును గట్టిగా పట్టుకొని స్థిరమైన విశ్వాసమును కలిగియుండాలి. ముసుకు వేసుకొని సాతాను చుట్టు తిరుగుతు మోసపుచ్చుచు ఉన్నాడు. 2వ కొరింథీ 2:11 నందు చెప్పబడిన దేవుని వాక్యమును బట్టి దేవుని స్తుతించుడి. సాతాను మనలను మోసపరచకుండునట్లు సాతాను తంత్రములను ఎరుగనివారముకాము. సాతానుతో వ్యవహరించుచున్నప్పుడు, సాతానును ఎదుర్కొనుచున్నప్పుడు, మనము ఖచ్చితముగా అతని తంత్రములను ఎరగువలసినవారము, అది చాలా ప్రాముఖ్యము.

## ద్వారపాలకుడు

ద్వారపాలకునియొక్క పని ఏమనగా తన యజమాని ముందు వెళ్లుచు లోనికి వచ్చుటకు అతనికొరకు ద్వారమును తీయుట. భయము అనేది సాతాను యొక్క ద్వార పాలకుడు. సాతాను తన నెరవేర్చిన కార్యములలో భయమును ప్రాముఖ్యముగా కలిగియుంటుంది, సాతాను కలిగియున్న స్నేహితులలో భయము అనేది చాల సమీపముగా ఉన్నది. దయ్యము తన ప్రణాళికలన్నిటిని కొనసాగించుటకు ముందు పిరికితనముగల ఆత్మ యెదుట ఆలోచనకు ఉంచుతుంది. భయము ఒక దురాత్మ, దేవుని ప్రధాన శత్రువుగా ముందు వెళ్లి దయ్యము తన విత్తనములు నేలలో విత్తువరకు సహాయపడుతుంది. భయము వాతావరణమును, సన్నిధిని, మాధ్యమమును మరియు పరిస్థితిని సాతాను కార్యమునకు కలుగజేస్తుంది. యోబు జీవితములో దీనిని మనము చూస్తాము....... నేను దేనికైతే భయపడతానో అది నా మీదికి వచ్చును, సాధారణ ప్రపంచములోనికి కనిపించని దేవుని ఆశీర్వాదములను విశ్వాసము ఏ విధముగా తీసుకొనివస్తుందో, అదే విధముగా కనిపించే ప్రపంచములోనికి సాతాను యొక్క కనిపించని విషయాలను భయము తీసుకొని వస్తుంది. ఒక వ్యక్తియొక్క జీవితములోనికి నాశనమును మరియు తన చెడుసంతతిని తీసుకొనివెళ్లుటకు దయ్యము భయమును ఒక వంతెనగా ఉపయోగించుకుంటుంది.

దయ్యము తన మార్గములలో విజయమును ఆలోచనలను విత్తుటము ద్వార పొందుకుంటుంది. ఎల్లప్పుడు ఎదిరించుము మరియు భయముతో కూడిన ఆలోచనలను తిప్పికొట్టుము. ఎప్పటికి వాటిని అంగీకరించుము. యేసు నామములో నీ పరిశుద్ధత ద్వార ఈ భయము అనే ఆత్మను పారద్రోలుము. భయమును తెలియజేయకుండ ఉండు విషయములో జాగ్రత్త తీసుకొనుము. భయమును కనుపరచడము అంటే ఇంకా దానిని అభివృద్ధిలోనికి తీసుకొని రావడము అని అర్థము.

## వంకరమాటలు

దినమెల్ల వారు నా మాటలు అపార్థము చేయుదురు నాకు హాని చేయవలెనన్న తలంపులే వారికి నిత్యము పుట్టుచున్నవి (కీర్తనలు 56 : 5).

మనలో అనేకులకు పలురకములుగా కష్టములు లేవనెత్తబడుచున్నాయి. మనము పనిచేయు స్థలములో మనము చెప్పని విషయమును బట్టి మనము నిందించబడియుండవచ్చును. దావీదు కూడ ఈ అనుభవమును కలిగియున్నాడు అతని మాటలు అపార్థము చేయబడ్డాయి మరియు అతడు నేరస్థుడిగా పరిగణించబడ్డాడు. ఇది కేవలము ఒక రోజు మాత్రమే కాదు, అయితే అది రోజు అతని జీవితములో సంభవించినది.

మన అనుదిన జీవితములో అటువంటి అనుకొనని పరిస్థితులు ఎదురైనప్పటికి, మన దేవుడు ఈ చెడు పరిస్థితులన్నిటిని మంచి పరిస్థితులుగా మార్చుటకు శక్తి కలిగినవాడు అన్న విషయమును మనము మరచిపోకూడదు. కీతీర్తనలు 34:19 నందు మనము ఈ విధముగా చదువుదుము, నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు వాటి అన్నిటిలోనుండి యెహోవా వానిని విడిపించును. కష్ట సమయాల ద్వార మనము వెళ్లుచున్నప్పుడు, ఇది మన జీవిత ముగింపు అని మనము ఆలోచన చేసుకొనకూడదు. నీతిమంతుడు అనేకమైన ఆపదలను ఎదుర్కొవలసి వస్తుంది అని మనము గ్రహించాలి అయితే దేవుడు ప్రతి పరిస్థితినుండి అతనిని విడిపించి సంతోషముగా అతడు జీవించుటకు ఆయన సహాయమును చేయును. అయితే, నీవు నీతిమంతుడవా? ప్రభువైన యేసుక్రీస్తుచేత నీ పాపములు క్షమించబడ్డాయా?యథార్థతను అనుసరించుచు పావము లేకుండ నీవు జీవించుచున్నావా? ఇవన్నియు కూడ చాలా ప్రాముఖ్యమైనవి.

ప్రార్థన ప్రకారముగా, నీవు మమ్మును శ్రమపరచిన దినముల కొలది వేము కీడనుభవించిన యేండ్లకొలది మమ్మును సంతోషపరచుము ( కీర్తనలు 90 : 15). మనము పోగొట్టుకొనినవాటిని తిరిగి ఇచ్చి ధీర్ఘశాంతము మరియు సంతోషముతో మనలను ఆశీర్వదించుటకు దేవుడు శక్తిగలవాడు. నీతిమంతుడిగా ఉండి నీవు శ్రమను అనుభవించినప్పుడు, నీ జీవితకాలము పెరుగుతుంది. భయపడకుము.

అననుకూల దినములలో, అననుకూల దినములలో ఖచ్చితముగా నేను నా యేసుక్రీస్తుపై నా విశ్వాసమును గట్టిగా ఉంచుకొందును, నిశ్చయముగా నేను ఆయనమీద నా విశ్వాసమును గట్టిగా ఉంచుకొందును. భయము కలిగిన దినములలో, భయము కలిగిన దినములలో నిశ్చయముగా నేను యేసుక్రీస్తుమీద ప్రేమ కలిగియుందును, నిశ్చయముగా నేను యేసు క్రీస్తుమీద ప్రేమ కలిగియుందును.

విశ్వాసపు మాటలు మరియు నీ నోటనుండి నిరీక్షణతో కూడిన మాటలు నిశ్చయముగా ఆనందమును మరియు నీ హృదయములో నమ్మకత్వమును తీసుకొనివచ్చును.

సాధారణముగా మనము గొప్ప ఇబ్బందులతో భారము కలిగియున్నప్పుడు, మనము మాట్లాడే మాట్లాడు మంచి మాటలు కావు. మనము మంచి అనుభవము కలిగిన క్రైస్తవులవే అయి ఉండవచ్చును అయినప్పటికి మనము కొన్నిసార్లు క్రింది మాటలను చెప్పుదుము.

1. ప్రభువు నా ప్రార్థన వినలేదు (యోబూ 30 : 20).
2. ప్రభువు నన్ను లక్ష్యపెట్టడములేదు (యోబు 30 : 20).
3. ప్రభువు నాయెడల కఠినుడయ్యాడు (యోబు 30 : 21)
4. ప్రభువు నన్ను శత్రువుగా చూచుచున్నాడు (యోబు 30 : 21).
5. ప్రభువు నన్ను లేవనెత్తి నేను కొట్టుకొనిపోవునట్లు చేయుచున్నాడు ( యోబు 30 : 22).
6. మేలుకు బదులుగా నేను కీడును పొందుకున్నాను (యోబు 30 : 26).

...... తరువాయి భాగము 9వ పేజిలో



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)


**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**

## నా యౌవనకాలపు గుండెచప్పుడు మరియు రక్త ప్రసరణ నా సృష్టికర్తయైన యేసుకొరకే!!

1967వ సంవత్సరములో, సహోదరి ఎమియమ్మల్ సన్యాసిని అమ్మల్ అనగా గౌరవనీయురాలైన మిషనరీ సువార్తికురాలు నెయ్యూరులోని మెమోరియల్ హాల్‌నందు 3 రోజులు సువార్త సభలను నిర్వహించారు. నేను ఆ పట్టణములో నా బాల్య విద్య అభ్యసించి యుంటిని. ఆమె బహువృద్ధురాలైయుండెను. నజరేతు ప్రార్థన సహవాసము నుండి కొంతమంది సహోదరులు అనగా సహోదరులు మైఖేల్ చెల్లాదుర్రై, సహోదరులు. జాన్‌వీక్లిఫ్, సహోదరులు. జూషువా జ్ఞానదుర్రై మరియు సహోదరులు జాన్ కోయిల్‌పిచ్చయ్ అను మొదలగువారు ఇతర దేవుని సేవకులతో కలసివచ్చి యేసుక్రీస్తును గురించి ప్రసంగించి వారి సాక్ష్యములను పంచుకున్నారు. సహోదరి. ఎమియమ్మాల్ సన్యాసిని అమ్మల్ ఆ ప్రసంగీకులకు సహాయము చేసి వారికి సేవచేయుటకు నన్ను ఉపయోగించుకున్నారు. నేను వారికి నీటిని అందించుచు, వారి బట్టలు ఉతుకుచు, వారి బూట్లు శుభ్రపరచుచు, వారికి ఆహారమును సిద్ధపరచుచు మరియు వారికి సహాయము చేయుటకు వారితో కూడ ఉంటిని. నెయ్యూరులోని డాక్టర్ అయ్యాదురైకి సంబంధించిన ఆంగ్లో ఇండిజినస్ క్లినిక్ యొక్క మేడపై వారు నివసించుచుండిరి. డాక్టర్. డి. అయ్యాదురై పరిచర్యపట్ల ఆసక్తికలిగి దేవుని సేవకులకు ఆర్థికముగా వారికి సహకరిస్తు ఉండేవారు. అతని చిన్న సహోదరుడు డాక్టర్. డి. షిమ్యోను చిన్న పిల్లల వైద్యశాలను నడిపించుచు ఉండేవాడు దానిపేరు శిశు వైద్య ఆశ్రయము. ఈ సహోదరుడు నన్ను ఎంతగానో ప్రేమించి ఎంతగానో ఆదరించెను. ఒకసారి అతడు నన్ను చూచి నీలో నేను ఒక ప్రత్యేకతను చూస్తున్నాను అని చెప్పాడు. ఇట్లు అతడు నన్ను మెచ్చుకున్నాడు. నేను ఆ సమయములో 18 సంవత్సరములు వయస్సు కలిగియుంటిని.




*Sis. Emiyammal Sanyasini Ammal*



*Bro. John Wycliffe*



*Dr. D. Ayyadurai*



*Dr. D. Simon*

ఆ మీటింగ్స్‌లలో, నజరేతు ప్రార్థన మందిరము యొక్క యౌవన ప్రసంగీకులు యేసుక్రీస్తుచేత వారు ఏ విధముగా రక్షింపబడ్డారో మరియు లోక పాపములనుండి ఏ విధముగా విడుదల పొందుకున్నారో వారి అనుభవములను పంచు కున్నారు. ప్రత్యేకముగా సినిమా బానిసత్వము నుండి ఏ విధముగా విడుదల పొందారో వారి



*Bro. Joshua Gnanadurai, Bro. Michael Chelladurai, Mr. John Arputharaj*

ఆ మీటింగ్స్‌లలో, నజరేతు ప్రార్థన మందిరము యొక్క యౌవన ప్రసంగీకులు యేసుక్రీస్తుచేత వారు ఏ విధముగా రక్షింపబడ్డారో మరియు లోక పాపములనుండి ఏ విధముగా విడుదల పొందుకున్నారో వారి అనుభవములను పంచుకున్నారు. ప్రత్యేకముగా సినిమా బానిసత్వమునుండి ఏ విధముగా విడుదల పొందారో వారి అనుభవమును పంచుకున్నారు. వారి యౌవన దినములలో చెడు అలవాట్లకు గురిచేసి లోకపు ఆనందములనుండి వారు ఏ విధముగా రక్షింపబడ్డారో వారు సాక్ష్యము చెప్పారు. ప్రభువైన యేసుక్రీస్తునందు పరిశుద్ధ జీవితము జీవించుటద్వార ఒక వ్యక్తి ఏ విధముగా సంతోషమును పొందుకొనగలడో వారు వివరించారు.

ఆ మీటింగ్స్‌లోని చివరి దినమున, నేను నా పాపజీవితమును గ్రహించి ప్రభువైన యేసుక్రీస్తును నా స్వంత రక్షకునిగా అంగీకరించాను. నేను పరిశుద్ధ జీవితమును ప్రేమించటము ప్రారంభము చేశాను. దేవుని కొరకు ఏదో ఒకటి చేయాలి మరియు ఉపయోగకరమైన జీవితమును జీవించాలని నేను షరతులులేనటువంటి ఒక నిర్ణయమును తీసుకున్నాను. ఈ అనుభవము దేవుడైన యేసుక్రీస్తును సేవించునట్లు నా జీవితమును నడిపించినది. ఆ దినమున, నేను నా పాపముల విషయమై పశ్చాత్తాపపడి, దేవుని వద్ద వాటిని ఒప్పుకొని నా జీవితమును పూర్తిగా ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తునకు సమర్పించుకున్నాను. నేను జీవముగల దేవుడైన యేసుక్రీస్తు ద్వార రక్షణ ఆశీర్వాదమును పొందుకున్నాను... మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము చెందుడి ( రోమా 12 : 2).


ఈ మీటింగ్స్ ముగింపున, నజరేతు ప్రార్థన మందిరము యొక్క దేవుని సేవకులు నాపై లోతైన ప్రేమను పెంచుకొని మరియు నన్ను లక్ష్యపెట్టి వారి స్థలమునకు వారితో పాటు వెళ్లాలని కోరుకున్నారు. కాబట్టి నేను వారితో పాటు వెళ్లుటకు నా తలిదండ్రులనుండి అనుమతిని పొందుకున్నాను. వారు నన్ను తిరునెల్వేలి జిల్లాలోని నజరేతు అను పట్టణమునకు తీసుకొనివెళ్లారు. మిషనరీ సువార్తికురాలైన సహోదరి. ఎమియమ్మల్ సన్యాసిని అమ్మల్ అను వారు కూడ మాతో ఉండిరి.

## సర్వోన్నతమైన అనుభవము! నజరేతు ప్రార్థన సహవాసము!

అది గడ్డివేసిన పాక. ఆ పాకలో, మార్గోషిస్ పాఠశాల మరియు కళాశాల నుండి ఉన్నత విద్యను చదువుకున్న ప్రజలు, ఉపాధ్యాయులు, లెక్షరర్లు మరియు అనేకమంది ఇతర ఆసక్తికలిగిన పురుషులు ప్రతిసాయంకాలము జరుగు మీటింగ్స్‌కు హాజరయ్యేవారు. సాధారణ ఉదయకాలపు భోజనము ఇవ్వబడేది!!! అన్నము మరియు సాంబారు ( కూరగాయల సాంబారు) మరియు రుచికరమైన రసము (కూరగాయల రసము) మధ్యాహ్న భోజనముగా పెట్టబడేది. అది నాకు ఆశ్చర్యకరమైన అనుభవము. ఆ గడ్డి పాకలో రాత్రింబగళ్లు ప్రభువుయొక్క సన్నిధిని అనుభవించాను. నేను దేవుని సేవకులయొక్క అలవాట్లు మరియు చర్యలద్వార ఆ ప్రదేశములో ఆకర్షించబడ్డాను. అక్కడనుండి గొప్పనాయకులు మరియు గొప్ప ఆత్మసంబంధమైన అనేకమంది వీరులు బయలుదేరారని నేను విన్నాను. వారివలెనె నేను కూడ దినదినము బలముగా ఎదుగాలనేది నా కోరిక.

## థేరి వద్ద అనుభవము! ఒంటరి స్థలము!!

ప్రతిరోజు సాయంకాలము 5 గంటలనుండి 8 గంటలవరకు థేరి అని పిలువబడిన స్థలములో కూడుకొనేవారు. అది ఎరుపురంగులో ఉన్నటువంటి ఎడారి నేల. వారు వ్యక్తిగత ప్రార్థనలు, బైబిల్ రీడింగ్స్, సమూహ ప్రార్థనలు మరియు సాక్ష్యములు చెప్పుకోవడము అను మొదలగు కార్యక్రమములు కలిగియుండేవారు. నేను కూడ పాలువంపులు ఆ ప్రార్థనలలో పొందుకోవడానికి వారు నాకు అనుమతి ఇచ్చారు మరియు ప్రార్థనాపూర్వకమైన జీవితము మరియు పరిశుద్ధాత్మచేత నడిపించబడు జీవితము యొక్క రహస్యము గురించి నాకు బోధించారు.


Bro. John Koilpitchai

నేను ఇప్పటికి వారిలో కొందరిని జ్ఞాపకము ఉంచుకున్నాను. సహోదరులు. శాంతకుమార్, సహోదరుడు. జాకోబ్ సెల్వరాజ్, సహోదరుడు. జాన్ అర్పుతరాజ్, సహోదరుడు. పాకియ రాజ్, సహోదరుడు. ఫిలిప్ జయసింగ్, సహోదరుడు. గుణశేఖర్, సహోదరుడు కుమారదాస్ (బెంగళూరు), సహోదరుడు. ఇమ్మానుయేలు, సహోదరుడు. కుమార్, సహోదరుడు. స్టాన్లీ, సహోదరుడు. డానియేలు, సహోదరుడు. గిద్యోను, సహోదరుడు. సమూయేలు, సహోదరుడు. తిమోతి, సహోదరుడు. మాణిక్కమ్, సహోదరుడు కాలేబు పాల్ పాండియాన్, సహోదరుడు జోసఫ్ గుణసింగ్, సహోదరుడు. టైటస్ మేరియ సుందరమ్, సహోదరుడు. బెన్ని, సహోదరుడు. జోతి పాండియాన్ అను మొదలగువారు.


Bro. R. Stanley
(Blessing Youth Mission)

15 దినముల తరువాత సహోదరి. ఎమ్మియామ్మల్ సన్యాసిని అమ్మల్ నన్ను తిరిగి నా స్థలమునకు తీసుకొనిపోవడానికి వచ్చినది. దేవుని సేవకులు కన్నీళ్లతో నా కొరకు ప్రార్థనచేశారు.

ఆ సమయములో, సహోదరుడు. మైఖేల్ చెల్లాదురై, సహోదరుడు. జాన్


Nazareth Prayer Fellowship - 1967

వీక్లిఫ్, సహోదరుడు జాషువా జ్ఞానదురై, సహోదరుడు. జాన్ కోయిల్‌పిచ్చయ్ మరియు ఇతర దేవుని బిడ్డలైన సహోదరులు, నామీద చేతులుంచి నా కొరకు ప్రార్థనచేశారు. ఆ ప్రార్థన సమయములో, వారిలో ఒకడు క్రింది విధముగా ప్రవచించాడు,

ఓ! కుమారుడా శ్యామ్ సెల్వ రాజ్! నేను నిన్ను నాకొరకు ఏర్పరచుకున్నాను. నేను నీ ద్వార గొప్ప సంగతులను చేయబోవుచున్నాను. నీ నామము ప్రకారము, నేను నిన్ను ఒక ప్రవక్తగా మరియు శక్తిగలిగిన వ్యక్తిగా బైబిలులోని సమూయేలువలె లేవనెత్తుదును. అనేకమందిని పోషించే తండ్రిగా నేను త్రిప్పుదును. దేవుని సేవకుడిగా ఉండు విషయములో నీవు సిగ్గుపడవు మరియు ప్రభువైన యేసుక్రీస్తు కొరకు నీవు ధైర్యముగల వ్యక్తిగా మార్పు చెందుదువు. నేను మీతో కూడ ఉందును మరియు నీవు కోరుకొను ప్రతిదానిని నేను నీకు అనుగ్రహిస్తాను. ప్రపంచములోని అనేక దేశములకు నేను నిన్ను పంపుదును మరియు నీ ద్వార నా రాజ్యమును స్థాపించుదును. నేను నీకు మంచి ఆరోగ్యమును మరియు పరిపూర్ణ సంవత్సరములను అనుగ్రహించుదును. నీవు నా దృష్టికి ప్రియుడవైనందున ఘనుడవైతివి నేను నిన్ను ప్రేమించుచున్నాను గనుక నీకు ప్రతిగా మనుష్యులను అప్పగించుచున్నాను నీ ప్రాణమునకు ప్రతిగా జనములను అప్పగించుచున్నాను ( యెషయా 43 : 4).



దాని వెంటనే, 1969వ సంవత్సరములో, దేవుడు నన్ను గొప్ప దైవజనుడైన రెవరెండ్.యస్. దేవదాసన్ దగ్గరికి దీన దైవజనునిగా పంపించాడు. ఈ దేవదాసన్‌గారు హెరాల్డ్ ఆఫ్ హిజ్ కమింగ్ అను మాసపత్రికకు ముఖ్య సంపాదకులుగా ఉండేవారు ఈ మాసపత్రిక పేరుగాంచిన క్రైస్తవ మాసపత్రిక. దేవుడు దయాళుడు. *(...to be continued in August 2022 issue)*

---

7వ పేజి తరువాయి భాగము.....

7. వెలుగునకు బదులు, చీకటి వచ్చెను (యోబు 30 : 26).
8. ఎవరు అనుభవించని సమస్యలను నేను అనుభవించాను.
9. నా జీవితము ఉపద్రవములతో ముగించబడినది (కీర్తనలు 31 : 10).
10. నా దినములు దారిద్ర్యములోనికి వెళ్లినవి ( కీర్తనలు 31 : 10).

నీవు కూడ ఈ విధమైన పరిస్థితిలో ఉన్నావా? అధైర్యపడవద్దు. దేవుడు నీ జీవితములో కూడ ఆశ్చర్యకార్యములు చేయును. అయితే నీవు చేయవలసిన కొన్ని పనులు ఉన్నాయి.

1. అపనమ్మకపు మాటలను మాట్లాడవద్దు. నమ్మకపు మాటలను మరియు నిరీక్షణతో కూడిన మాటలను మాట్లాడుము.
2. నీ విశ్వాసవిషయములో నిన్ను తికమకచేసే ప్రజలను దూరముగా ఉంచుము. నీ విశ్వాసమును పెంచే ప్రజలతో బలమైన సహవాసమును కలిగియుండుము. యేసుక్రీస్తు కొరకు సాక్ష్యము కలిగిన జీవితమును జీవించుటకు నీ శక్తికొలది ప్రయాసపడుము.

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

3. నీ జీవితములో మంచి జరుగు అవకాశము లేనప్పటికి, ఆశ్చర్యకార్యములను ప్రభువు నీ జీవితములో చేయును అని ప్రభువునందు విశ్వాసముంచుము, నిరీక్షణ కలిగిన ప్రార్థనలతో ఆయనమీద మాత్రమే ఆనుకొనుము. నిశ్చయముగా ఆశ్చర్యకార్యములు సంభవించును.

మీ అంగలార్పు నాట్యముగా మార్చివేయబడుతుంది (కీర్తనలు 30 : 11).

************

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

**(This Account is for Tax Exemption for Indians only )**

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

**E.mail : sam@echoofhiscall.org**

## ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-     జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :
**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/21-23**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"**
on 6th JUNE, 2022
**If un-delivered please return to:**
**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

## *JESUS LOVES YOU!*

**To**

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by him at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**